# హంసలను వేటాడొద్దు

## బోరిస్ వాసిల్యేవ్



Don't Shoot the White Swans • Boris Vasilyev • Environmental Fiction



పర్యావరణ సాహిత్యం

# హంసలను వేటాడొద్దు

బోరిస్ వాసిల్యేవ్

అనువాదం

కె. సురేష్

కావ్య
పబ్లిషింగ్ హౌస్

**Don't Shoot the White Swans**
by ***Boris Lvovich Vasilyev***

మొదటి ముద్రణ : నవంబర్, 2014

ISBN: 978-93-83057-14-6

*ప్రచురణ*
**కావ్య పబ్లిషింగ్ హౌస్**
12-13-830/13/బి, ఫ్లాట్ నెం.103,
ఎస్.ఎస్.ఆర్. అపార్ట్‌మెంట్స్,
గోకుల్‌నగర్, తార్నాక,
సికింద్రాబాద్ - 500 017.
ఫోన్ : 9989599135
email : kavyaph11@gmail.com

For eBOOK: kinige.com

*ప్రతులకు*
మంచి పుస్తకం, తార్నాక, సికింద్రాబాదు, ఫోన్: 9490746614.
email: info@manchipustakam.in
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాదు.
నవోదయ బుక్‌హౌస్, హైదరాబాదు.
మైత్రీ బుక్‌హౌస్, విజయవాడ.

***వెల రూ. 150/-***

*ముద్రణ*
చరిత ఇంప్రెషన్స్
హైదరాబాద్ - 500 020.



యెగార్ అనే ఒక సున్నిత మనస్కుడైన వ్యక్తి కథ ఇది. అతడు ఎంతో భావుకుడు, పర్యావరణ ప్రేమికుడు, తాత్త్వికుడు. అంతకంటే మంచి పనివాడు, మనసుపెట్టి తనకు సంతృప్తినిచ్చే వరకు పని చేస్తాడు. అయితే లౌకికంగా అతడు అసమర్థుడు, ఏమీ చేతకాని వాడు.

ఉమ్మడి వ్యవసాయ క్షేత్రంలో సంతోషంగా ఉన్న అతడిని అతని తోడల్లుడు – భవిష్యత్తు ఉందంటూ – కొత్తగా ఏర్పడిన ఒక కాలనీకి తీసుకువస్తాడు. 1973లో రాసిన ఈ నవల అప్పటి రష్యాలో వస్తున్న మార్పులను అంతర్లీనంగా చిత్రీకరిస్తుంది – శ్రమకు తగిన ఫలితం చెల్లించకుండా కాంట్రాక్టు పద్ధతిలో డబ్బు చెల్లించడం, పర్యటన ఆధారంగా స్థానిక ప్రభుత్వం డబ్బున్న పట్టణవాసుల నుంచీ ఆదాయం సమకూర్చుకోవాలనుకోవటం, లిండెన్ బెరడును సేకరించి తెచ్చిన వాళ్లకు అటవీశాఖ ఇంత డబ్బు ఇస్తామని ప్రకటించటం, ఫిల్, క్రోక్‌లాంటి వాళ్లతో కలిసి యెగార్ సొంతంగా డబ్బులకు పనులను ఒప్పుకోవడం మొదలైనవి.

యెగార్‌కి పూర్తిగా వ్యతిరేకమైనవాడు ఫ్యోదార్ ఇపతోవిచ్. అటవి అధికారిగా అనుమతి లేకుండా చెట్లు నరుకుతాడు, పై అధికారులను 'మంచి చేసుకుని' తన పనులు సాగించుకుంటాడు. రక్షిత అడవిలోకి పర్యాటకులను అనుమతించి డబ్బులు తీసుకుంటాడు. లిండెన్ బెరడు చేరవెయ్యటానికి ప్రభుత్వ వాహనం వాడుకుని అనుమతి కోసం వచ్చిన యెగార్‌కి నీతిబోధ చేస్తాడు.

పందిమాంసం అమ్మటానికి పట్టణంలోని మార్కెట్టుకి వెళ్లిన యెగార్‌ని అక్కడ 'ముద్ర' వేసే అధికారీ, అతని బంటులు ఇద్దరూ మోసం చేసిన విధానం కలిచివేస్తుంది.

మంచివాళ్లయిన పాత్రలు నవలలో ఇంకా ఉన్నాయి: స్థానిక పాఠశాలలో టీచరు అయిన నోనా యూరీవ్నా, జిల్లా కేంద్రంలో అటవీ వార్డెను అయిన యూరి పెత్రోవిచ్.

అవినీతిపరుడైన ఫ్యోదార్‌ని తొలగించి అతడి స్థానంలో యెగార్‌ని అటవీ అధికారిగా చేస్తాడు యూరి పెత్రోవిచ్. ఈ పనిలో యెగార్ మనసా, వాచా, కర్మణా నిమగ్నమవుతాడు. అతడి ఊహలకు ఎటువంటి ప్రతిబంధకాలు లేకపోవడంతో, పని గంటలకు ఎటువంటి పరిమితులు లేకుండా సంతోషంగా, స్వేచ్ఛగా పని చేస్తాడు. తన పాత మిత్రులు అనధికారికంగా చెట్లు నరికివేస్తుంటే వాళ్లని నిలేస్తాడు, ఎటువంటి బుజ్జగింపులకు, ప్రలోభాలకు, బెదిరింపులకు లొంగడు.

యెగార్ కొడుకు కోల్కా తండ్రికంటే సున్నిత మనస్కుడు. తండ్రిని ఎవరైనా ఏమైనా అంటే ఎంతో బాధపడిపోతాడు. తండ్రి నుంచి పర్యావరణం పట్ల ప్రేమని, బడి నుంచి హేతుబద్ధతిని, యెగార్ నుంచి శాస్త్రీయ పరిశీలనను అలవర్చుకుంటాడు. అతడు కవి కూడా! అట్లాంటి తండ్రీ, కొడుకుల కోసం ఈ లోకం ఇంకా ఎదురు చూస్తోంది.

సోవియట్ రష్యాలో రాజకీయంగా, సామాజికంగా మార్పులు చేసుకుంటున్న నేపథ్యంలో పర్యావరణపరంగా ఆలోచింపచేసే లోతైన భావాలతో బోరిస్ వాసిల్యేవ్ రాసిన ఈ నవల ప్రస్తుత కాలంలో ఎంతో అవసరమైనది. తెలుగు పాఠకులకు ఈ నవలను అందించ గలుగుతున్నందుకు సంతోషంగా ఉంది.

ఈ నవలను కినిగే ఈ-మ్యాగజైన్‌లో ధారావాహికంగా ప్రచురించిన సంపాదకులకు, పరిచయ వాక్యాలు రాసిచ్చిన సీనియర్ జర్నలిస్టు, ఆర్టిస్టు టి.వి. గారికి ధన్యవాదాలు.

**– పరుచూరి సుబ్బయ్య**

కావ్య పబ్లిషింగ్ హౌస్

# పాత్రల పరిచయం

**యెగార్ సవెలిచ్ పొలుష్కిన్ :** వడ్రంగం పనివాడు, నవలా నాయకుడు. పనిమంతుడు, సున్నిత మనస్కుడైనప్పటికీ భార్యతోసహా అందరితో అసమర్థుడుగా ఎగతాళికి లోనవుతాడు. రష్యన్ పేర్లలో మూడు భాగాలు ఉంటాయి. పూర్తి పేరు, లేదా మధ్య పేరు కలిపి సంభోదింపబడడం గౌరవంగా భావిస్తారు.

**హారితీనా పొలుష్కిన్ :** యెగార్ భార్య. గయ్యాళి భార్యగా కనపడే ఈమె తాపత్రయం పిల్లలకి తిండి ఎలా సమకూర్చటం, చదువు ఎలా చెప్పించటం అన్నదే. కొడుకు కోల్కా కాకుండా ఓల్యా అనే నెలల కూతురు కూడా ఉంది. ఆడవాళ్ల పేరుని పొట్టిగా చెయ్యటంలో తేడాలుంటాయి. ఉదాహరణకు హారితీనాని తీనా అంటే ఉన్న మర్యాద హార్యా అనటంలో లేదు.

**కోల్కా పొలుష్కిన్ :** యెగార్ కొడుకు. తండ్రిలాగే సున్నిత మనస్కుడు, పర్యావరణ ప్రేమికుడు, అంతేకాకుండా పుస్తకాల పురుగు, కవి!

**ఫ్యొదార్ ఇపతొవిచ్ బుర్యానోవ్ :** యెగార్‌కి తోడల్లుడు. డబ్బు సంపాదనే ప్రధాన ధ్యేయంగా గల అవినీతిపరుడు. మారుతున్న పరిస్థితులను ముందుగానే ఊహించి వాటిని తనకు అనుకూలంగా మలుచుకో గలిగినవాడు. పై అధికారులను మంచి చేసుకుని తన పనులు సాగించుకుంటాడు. అయితే కొత్తగా వచ్చిన యువ, నిజాయితీ పరుడైన అటవీ వార్డెను కారణంగా ఆస్తులు జప్తు చెయ్యబడి, ఉద్యోగం కోల్పోతాడు.

**మారిత్సా బుర్యానోవ్ :** యెగార్‌కి వదిన, హారితీనాకి అక్క. ఫ్యొదార్ సంపాదనకు మురిసిపోయి దానినంతటినీ ప్రదర్శించే భార్య.

**ఓవా బుర్యానోవ్ :** ఫ్యొదార్ కొడుకు. డబ్బువల్ల పాడైపోయినవాడు. డబ్బు విషయంలో తండ్రిని మించిన తనయుడు. కోల్కా మంచితనాన్ని ఆసరా చేసుకుని అతడిని ఏడిపిస్తుంటాడు.

**ఓల్యా కుజినా :** కోల్కా, ఓవాల సహాధ్యాయి. (వీళ్లంతా చిన్న పిల్లలే కానీ) కోల్కా ఓల్యాని ప్రేమిస్తాడు. అయితే అతడిని పట్టించుకోకుండా డబ్బున్న కారణంగా ఓవా ఏం చేసినా భరిస్తూ అతడి వెంట పడుతుంటుంది.

**నోనా యురీవ్నా :** స్థానిక పాఠశాలలో టీచరు. సున్నితమనస్కురాలు. ఒంటరి తల్లితో ఉంటూ లెనిన్‌గ్రాడ్‌లో చదువుకుంది. పెళ్లి కాలేదన్న ఆలోచనతో పాటు ఇతరులు అవహేళన చేస్తుండడం ఆమెను కుంగదీస్తుంది.

**యూరి పెత్రొవిచ్ చువలోవ్ :** జిల్లా కేంద్రంలో యువ అటవీ వార్డెను. నిజాయితీపరుడు. అనాథ అయిన అతడిని పక్కింటి పేద మహిళ ప్రేమతో పెంచుతుంది. ఆ విషయం తెలిసిన తరువాత కూడా ఆమెను తల్లిగానే ప్రేమిస్తాడు. నోనాని ప్రేమిస్తాడు. నాటకీయంగా అనిపించే కొన్ని సమస్యల నుంచి బయటపడి వాళ్లిద్దరూ ఒకటవుతారు. అందులో యెగార్ పాత్ర కూడా ఉంటుంది!

**యకోవ్ ప్రకోపిచ్ సజనోవ్ :** పడవలు అద్దెకు ఇచ్చే కేంద్రానికి సంచాలకుడు. ఆదేశాలు అమలు చెయ్యటం తప్పించి సొంత ఆలోచన ఉండదు. తన భద్రత ముఖ్యం అనుకునే మనిషి. పడవ పోగొట్టినందుకు యెగార్‌ని పనిలోంచి తొలగిస్తాడు.

**క్రోక్, ఫిల్ :** తాగుబోతులైన ఆవారాగాళ్లు. అమాయకులను మోసం చేసి డబ్బు చేసుకోవడం, దొంగతనాలు చెయ్యడం వీళ్ల పని. కొంతకాలం యెగార్ వీళ్లతో పాటు సావాసం చేస్తాడు.

## రచయిత స్వగతం

అడవిలోకి అడుగుపెట్టగానే నాకు పోప్లార్ చెట్ల గుసగుసల్లో, కవుకు చెట్ల నిట్టూర్పుల్లో, బండిగురువింద చెట్ల బరువైన అలల కదలికల్లో యెగార్ జీవితం కనపడుతుంది. నేను యెగార్ కోసం కలయచూస్తాను.

జూన్ నెల కవుకుచెట్ల అడవిలో అలసట ఎరుగని నిరంతర ఆశావాదిగా అతడు కనపడతాడు. శరత్ రుతువు చిత్తడిలో అతడు పనిలో మునిగిపోయి, చిందరవందరగా కనపడతాడు. గడ్డకట్టిన శిశిరంలో ఆలోచనామగ్నుడై, మెరిసిపోతూ కనపడతాడు. శోభించే వసంతకాల పువ్వుల్లో ఏకకాలంలో ప్రశాంత చిత్తుడిగా, సహనంలేనివాడిగా కనపడతాడు. అతడు తనకూ, ప్రజలకూ ఎంత వైవిధ్యంగా ఉండేవాడోనని నాకు ఎప్పుడూ ఆశ్చర్యం గొలుపుతూ ఉండేది.

తనకోసం, ప్రజలకోసం జీవించిన అతడి జీవితమూ వైవిధ్యంగా ఉండేది.

కానీ అన్ని జీవితాలూ వైవిధ్యభరితమైనవేనేమో? తనకోసం, ప్రజలకోసం వైవిధ్యంగా ఉంటాయేమో? ఈ వైవిధ్యాల మొత్తం కూడిక ఎప్పుడూ ఒక్కటే ఉంటుందేమొ? వైవిధ్యంగా ఉన్నప్పటికీ, అనిపించినప్పటికీ మనం ఎప్పటికీ ఒకే రకంగా ఉంటామేమో?

యెగార్ ఎప్పుడూ తనలాగే ఉండేవాడు కాబట్టి ఒకటిగానే ఉండేవాడు. అతడు అంతకంటే మెరుగ్గాగాని, హీనంగాగాని ఉండేవాడు కాదు, అలా కనపడాలని ప్రయత్నమూ చేసేవాడు కాదు. అతడు తర్కబద్ధంగానో, ఒక లక్ష్యంతోనో ప్రవర్తించేవాడు కాదు, పైవాడి ఆమోదం కోసం ఏదీ చేసేవాడు కాదు; తన అంతరాత్మ ఎలా చెబితే అలా నడుచుకునేవాడు.



# 1

**యెగార్** పొలుష్కిన్ అంటే ఆ కాలనీ అంతటిలో అసమర్థుడని పేరు. అతడికి ఆ బిరుదు ఎలా వచ్చిందో ఎవరికీ గుర్తులేదు. విడవకుండా వెంటాడుతున్న దురదృష్టంతో విసిగిపోయిన అతడి భార్య కూడా చికాకు పెట్టే దోమల రొద మాదిరిగా : "నా జీవితానికి శాపమైన నా బతుక్కి భారమైన ఎందుకూ పనికిరాని అసమర్థుడైన నీ మీద దేవుడైనా జాలి..." అంటూ ఏడుస్తూ ఉండేది.

ఊపిరి తీయగలిగినంతవరకు విరామచిహ్నం అనేది లేకుండా అలా ఆమె రొద పెట్టేది. యెగార్ విచారంగా నిట్టూర్చేవాడు. తండ్రి గురించి తల్లి అనే మాటలకు మనసు గాయపడి ఇంటి వెనకకు వెళ్లి ఏడ్చేవాడు పదేళ్ళ కొడుకు కోల్కా. తల్లి అంటున్నది కూడా నిజమేనని తెలిసి అందుకు కూడా అతడు ఏడ్చేవాడు.

ఈ అరుపులు, తిట్లకి యెగార్ ఎప్పుడూ అపరాధభావనకు గురయ్యేవాడు. తర్కంవల్ల కంటే అతడి అంతరాత్మవల్ల అతడు అపరాధభావనకి గురయ్యేవాడు. ఈ కారణంవల్ల అతడు ఎప్పుడూ వాదనకి దిగేవాడు కాదు, తనని తాను నిందించుకుని బాధపడేవాడు.

యెగార్ భార్య హారితీనా పోలుష్కిన్ ఉత్తర రష్యా నుంచి వచ్చింది. "అందరికీ డబ్బు సంపాదించేవాళ్లు మొగుడుగా దొరుకుతారు. వాళ్ల ఇళ్లు సంపన్నంగా ఉంటాయి. వాళ్ల భార్యలు చిలకల్లా కులుకుతూ ఉంటారు...!" అనుకుంటూ శాపనార్థాల నుంచి శోకాలలోకి ఆమె ఇట్టే మారిపోతుంది. పుట్టిననాటి నుంచే తనకు కష్టాలు మొదలయ్యాయని ఆమె భావిస్తుంది. తాగిన మత్తులో ఉన్న మతగురువు పలకటమే కష్టం అయిన పేరు ఆమెకి పెట్టాడు. ఇరుగుపొరుగు మహిళలు దానిని రెండు అక్షరాలకు కుదించి "హార్యా మళ్లీ మొదలుపెట్టింది – మొగుడిని సాధిస్తోంది," అంటుంటారు.

పుండుమీద కారం చల్లినట్టుగా, ఆమె చెల్లి (పీపాలాగా ఉంటుంది) మార్యా పెదాలు బిగించుకుని, కళ్లు తిప్పుకుంటూ గర్వంగా కాలనీలో నెమలి మాదిరి తిరుగుతుంది.

"తీనా అదృష్టం బాగాలేక మంచి మొగుడు దొరకలేదు. అది మాత్రం నిజం, చ్చొ... చ్చొ..." అంటూ పెదాలు బిగించుకుంటుంది హారితీనా ఉన్నప్పుడు. కానీ ఆమె లేనప్పుడు మాత్రం హార్యా అంటూ, పెదాలు సాగదీసి నవ్వుతుంది.

కానీ, వాళ్లు ఈ కాలనీకి రావటానికి కారణం మార్యానే. ఊళ్లో ఇల్లు అమ్ముకుని, ఇక్కడకు వచ్చి అందరి అవహేళనకు గురికావటానికి కారణం కూడా మార్యానే.

"అక్కడ నాగరిక జీవితం ఉంది, తీనా. సినిమాలు వేస్తారు," అంటూ వాళ్లను ప్రలోభ పెట్టింది.

ఇక్కడ సినిమాలు ఉండటం నిజమే, కానీ హారితీనా ఎప్పుడూ వెళ్లలేదు. వాళ్ల ఇంటి పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. ఆమె భర్తని చూసి అందరూ నవ్వేవాళ్లు. పైగా వేసుకోటానికి మంచి బట్టలు కూడా ఆమెకు లేవు. అవే బట్టల్లో రోజూ అందరి ముందు తిరుగుతుండటంతో ఆమె కూడా పాతబడి పోయినట్టుగా అయిపోయింది. కానీ మారిత్సాకి (అవును, ఆమెను పొట్టిపేరుతో హార్యా అనేవాళ్లు, కానీ ఆమె చెల్లిని పూర్తి పేరుతో మారిత్సా అని పిలిచేవాళ్లు!) మొత్తం అయిదు జతల ఉన్ని బట్టలు ఉన్నాయి – మూడు రోజువారీ వాడకానికి, రెండు దాపుడివి. నాగరిక జీవితానికి అవసరమైన, నలుగురికి ప్రదర్శించగల, ఛాతీ పొంగించుకుని తిరిగే దుస్తులు ఆమెకు ఉన్నాయి.

హారితీనా దురదృష్టానికి ఏకైక కారణం: ఆమె ప్రియమైన భర్త యెగార్. చర్చిలో పెళ్లి చేసుకోకపోయినా చట్టబద్ధమైన మొగుడు, తన సంతానానికి తండ్రి, ఇంటి సంపాదనాపరుడు; వాడి జిమ్మడ.

ఇంకొక విషయం, ఒక గొప్ప వ్యక్తి అయిన మార్యా భర్త ఫ్యాదార్ ఇపతొవిచ్ బుర్యానోవ్‌కి యెగార్ స్నేహితుడు. అతనికి రెండు బజార్ల అవతల అయిదు కిటికీల ఇల్లు ఉంది, మంచి కలప దుంగలతో చిన్న బుడిపె కూడా లేకుండా చేసిన కిటికీలు. జింకుతో చేసిన ఇంటి కప్పు కొత్త పళ్లెంలా తళతళా మెరుస్తోంది. ఇంటి పెరడులో రెండు దుక్కల్లాంటి పందులు, ఆరు గొర్రెలు ఉన్నాయి. జోర్కా అనే ఆవు కూడా ఉంది. అది మంచి పాలచార ఉన్న ఆవు. అది ఉంటే సంవత్సరం పొడవునా పాడికి కొరత ఉండదు. ఇంటికప్పు నడిదూలం మీద కోడిపుంజు చెక్కబొమ్మ ఉంది. ఇంటికి వచ్చిన వాళ్లందరికీ అచ్చుమైన కోడిపుంజులాంటి ఆ చెక్కబొమ్మను గొప్పగా చూపించే వాళ్లు:

"స్థానిక కళాకారుడి అద్భుత సృష్టి. దానిని గొడ్డలితో చేశాడు. పాత రోజుల్లో చేసినట్టుగానే గొడ్డలి తప్పించి మరో పనిముట్టు ఉపయోగించలేదు, తెలుసా!"

ఈ అద్భుతానికీ ఫ్యొదార్ ఇపాతొవిచ్‌కీ సంబంధం ఏమీలేదు, అది అతడి ఇంటి మీద ఉందంతే. ఆ కోడిపుంజు చెక్కబొమ్మను యెగార్ పొలుష్కిన్ చేశాడు. కాలక్షేపానికి అతడికి కావలసినంత సమయం ఉంది అప్పుడు. కానీ పనికివచ్చే పనిమాత్రం అతడివల్లకాదు ఇప్పుడు...

హారితీనా నిట్టూర్చింది. చనిపోయిన తనతల్లి తనని సరిగా గట్టెక్కించలేదు. తన తండ్రి చెర్నాకోలతో తనకు సరిగా బుద్ధిగరపలేదు! అలా చేసి ఉంటే తాను యెగార్‌ని కాకుండా, ఫ్యొదార్‌ని కట్టుకుని ఉండేది. అప్పుడు రాణీలాగా దర్జాగా బతికేది.

కనుచూపుమేర ఎటు చూసినా అడవులు పరచుకుని ఉన్న సమయంలో ఫ్యొదార్ బుర్యానోవ్ అదృష్టాన్ని వెతుక్కుంటూ ఇక్కడకు వచ్చాడు. అప్పుడు కలపకు గిరాకీ ఉండేది. దఢాల్ దఢాల్ మంటూ ఉత్సాహంగా అడవులను తెగనరికారు, డబ్బు సంపాదించారు.

అప్పుడే ఈ కాలనీ కట్టారు. విద్యుత్తు, నీటి సరఫరా తెచ్చుకున్నారు. ఇక్కడికి రైలుమార్గం పడేనాటికి కొట్టడానికి ఒక్క చెట్టు కూడా మిగలలేదు. ఆ దశలో అస్తిత్వం, ఒకరకంగా చెప్పాలంటే ఎవరిదో అంతరాత్మను వెనక విడిచిపెట్టింది. ఒకప్పుడు పచ్చగా విరాజిల్లిన కవుకు చెట్ల అడవి ఇప్పుడు అంతరించిపోయింది. ఇప్పుడు ఎవరికీ అవసరంలేని ఒక కాలనీ అక్కడ మిగిలిపోయింది. నల్ల చెరువునీ, దాని చుట్టూ మిగిలి ఉన్న అటవీ ప్రాంతాన్నీ అతికష్టం మీద జిల్లా సంస్థలూ, అధికారులూ రక్షిత జలాశయంగా ప్రకటించగలిగారు. దాంతో అక్కడి పనులన్నీ ఆగిపోయాయి. అయితే అత్యాధునికమైన కలపను కోసే రంపపు మిల్లు ఆ కాలనీలో ఉండిపోయింది. దాంతో కలపను రవాణా చేసే పనిని చేపట్టారు. దిగుమతి అయిన కలపను కోసి మళ్లీ ఎగుమతి చేసేవాళ్లు. ఫలితంగా నిన్నటి దాకా అడవిని కొట్టినవాళ్లు ఇప్పుడు కలప, చెక్క మోసే హమాలీలుగా, రంపపు మిల్లులో కార్మికులుగా మారారు.

ఈ పరిణామాలన్నింటినీ ఫ్యొదార్ ఇపతొవిచ్ సరిగ్గా ఒక సంవత్సరం ముందుగానే ఊహించి తన భార్యతో చెప్పాడు, "డబ్బు సంపాదించే కాలం అయిపోయింది మారిత్సా. త్వరలోనే ఇక్కడ నరకటానికి ఏమీ మిగలదు. మంచి రోజులు మిగిలి ఉండగానే నాలుగు కాలాలపాటు ఉండే మరో పని చూసుకోవాలి."

ఆ పనిని అతడు దొరకబుచ్చుకున్నాడు: నల్ల చెరువు చుట్టూ మిగిలి ఉన్న రక్షిత అటవీ ప్రాంతానికి అటవీ అధికారిగా ఉద్యోగం పొందాడు. అప్పటినుంచి అతడికి కావలసినంత పశువుల మేత, పట్టుకున్నన్ని చేపలు, కాణీకి కావలసినన్ని కట్టెపుల్లలు

ఇంటికి రాసాగాయి. ఆ సమయంలోనే అతడు తన కొత్త ఇల్లు కట్టుకున్నాడు, ఎన్నో వస్తువులు సమకూర్చుకున్నాడు, పశువులు కొనుక్కున్నాడు, తన భార్యకు అందమైన బట్టలు కొన్నాడు. ఒక్క మాటలో చెప్పాలంటే అతడికి అతడే యజమాని.

అతని ప్రవర్తన కూడా అలాగే ఉండేది. ఒకడిని అడుక్కునేది లేదు, ఒకడిని బతిమాలేది లేదు. అతడికి డబ్బులూ, మాటలూ రెండింటి విలువా బాగా తెలుసు. మంచి కారణం లేకుండా వాటిల్లో ఏ ఒక్కదానిని జారవిడవడు. ఒకడితో ఒక సాయంత్రమంతా ఒక్క మాట కూడా మాట్లాడకుండా నోరుమూసుకుని ఉండగలడు, మరొకడితో చెవి దిబ్బడి వేసేలా సలహాలు ఇవ్వగలడు.

"యెగార్, నీ జీవితాన్ని నువ్వు నిర్దేశించటంలేదు, అది నిన్ను నడిపిస్తోంది. అలా ఎందుకు ఉందంటావ్? ఒక్కసారి ఆలోచించు."

గొర్రెలా తలూపుతూ యెగార్ విని, నిట్టూర్చేవాడు: తన జీవితం ఎంత దరిద్రంగా, ఎంత హీనంగా ఉంది! తన కుటుంబాన్ని సహనం అంచులకు నెట్టాడు. తాను అవమానాల పాలయ్యాడు. చుట్టుపక్కల వాళ్లముందు పరువు లేనివాడయ్యాడు – ఇవన్నీ నిజమే. ఫ్యోదార్ ఇపతొవిచ్ ఉన్నది ఉన్నట్టు చెప్పాడు. కానీ తను భార్య ముందు, కొడుకు ముందు, మంచివాళ్ల ముందు అతడు అపరాధ భావనకు లోనౌతున్నాడు. అవును, దీనికంతటికీ, ఈ జీవితానికి అంతం పలకాలి. ఒక కొత్త జీవితాన్ని మొదలుపెట్టాలి – అర్థవంతమైన, ప్రకాశవంతమైన జీవితం. దానికి స్వాగతం పలుకుతూ ఫ్యోదార్ ఇపతొవిచ్ దయతో మరొక గ్లాసు మద్యం పోస్తే ఎంత బాగుంటుంది?

"అవును, జీవితాన్ని మలుపు తిప్పాలి, నువ్వు యజమానివిగా ఉండాలి: పెద్దవాళ్లు అదే చెప్పేవాళ్లు."

"నిజం చెప్పావు, ఫ్యోదార్ ఇపతొవిచ్. నిజాన్ని ఎంత బాగా చెప్పావు!"

"గొడ్డలి ఉపయోగించటంలో నీకు మంచి పనితనం ఉంది, ఆ విషయం నేను ఒప్పుకుంటాను. కానీ – ఏం ప్రయోజనం."

"అవునవును, నిజమే కదా."

"నీకు ఎవరైనా దారి చూపాలోయ్, యెగార్."

"అవునవును, ఫ్యోదార్ ఇపతొవిచ్, ఆ అవసరం నాకు ఎంతైనా ఉంది!"

ఆందోళనతో యెగార్ నిట్టూర్చేవాడు. నిరసనతో ఫ్యోదార్ నిట్టూర్చేవాడు. అక్కడున్నవాళ్లంతా నిట్టూర్చేవాళ్లు – జాలితో కాదు, తిరస్కార భావనతో. వాళ్ల చూపుల వల్ల యెగార్ తల ఇంకా కిందకి వంగిపోయేది. అతడికిదంతా అవమానకరంగా ఉండేది.

కానీ, ఎవరైనా కాసేపు ఆలోచిస్తే దాంట్లో అవమానపడవలసింది ఏమీలేదని అర్థమవుతుంది. యెగార్ ఎప్పుడూ మనసుపెట్టి పనిచేసేవాడు, తనమానాన తాను బతికేవాడు, చెడు తిరుగుళ్లు ఏమీ లేవు. కానీ, ఎందుకోగానీ అపరాధభావన అతడిని వెంటాడుతూ ఉండేది. అతడు ఎవరితోనూ వాదనకు దిగేవాడుకాదు. తనని తాను తిట్టుకుంటూ తెగ కుమిలిపోయేవాడు.

తమ సొంత ఊరిలోని ఉమ్మడి వ్యవసాయ క్షేత్రంలో డబ్బున్నా, లేకపోయినా, గౌరవంగా బతికేవాళ్లు. ఆ పాత గూటినుంచి అందరూ ఒకేసారి ఎగిరిపోయి వచ్చారు – మతిలేని పక్షిలాగా, ఇల్లువాకిలి, పిల్లాజెల్లా లేని బికారి మాదిరి అతడు ప్రవర్తించాడు. అప్పుడతడిని దెయ్యం ఏదో పూనినట్టు ఉంది.

అది మార్చి నెల, మంచు బాగా కురుస్తోంది, చలి ఎముకలను కొరికేస్తోంది. అతడి అత్తగారు, అంటే హారితీనా, మారిత్సాల అమ్మ పరలోకానికి వెళ్లింది. అందుకు ఎంతో మంచి సమయం ఎంచుకుంది – పండగ ముందురోజులు కావటంతో బంధువులందరూ వచ్చారు. మంచులో కార్లు కూరుకుపోతాయి కాబట్టి అందరూ స్లెడ్జ్ బళ్లల్లో వచ్చారు. మారిత్సా కూడా అలాగే వచ్చింది, ఆమె భర్తతో కాకుండా ఒంటరిగా వచ్చింది. అమ్మ చనిపోయినందుకు దుఃఖించారు, అంతిమ సంస్కారాలు చేశారు, చేయవలసిన కార్యక్రమాలన్నీ నిర్వహించారు. విచారపు రోజులు అయిపోయి మారిత్సా నల్ల రుమాలు తీసేసి తన పట్టు శాలువా వేసుకున్న తరువాత మొదలుపెట్టింది, “మీ పల్లెలో నాగరిక జీవనమే లేదు.”

“ఏమలాగంటున్నావు?” యెగర్‌కి అర్థం కాలేదు.

“ఇక్కడ ఆధునికమైనది ఏదీ లేదు. అదే మా విషయానికొస్తే ఫ్యొదార్ కొత్త ఇల్లు కడుతున్నాడు: బజారువైపుకి అయిదు కిటికీలు ఉంటాయి. మాకు విద్యుత్తు ఉంది, అన్ని వస్తువులు దొరికే కిరాణా కొట్టు ఉంది, ప్రతి రోజు సినిమాలు ఉంటాయి.”

“ప్రతి రోజూ – కొత్త సినిమానా?” తీనా నోరు వెళ్లబెట్టింది.

“చూసిన సినిమానే మళ్లీ చూస్తామా ఏమిటి? మాకు ఫ్యాషన్ వస్త్రాల దుకాణం ఉంది, దిగుమతి చేసుకున్న స్టీలు సామగ్రి అమ్మే కొట్టు ఉంది...”

చీకటి మూలలనుంచి పాత దృశ్యాలు తీక్షణంగా చూస్తున్నాయి. మేరీ మాత బొమ్మ ఇప్పుడు నవ్వటంలేదు, నొసలు చిట్లించి చూస్తోంది – కానీ ఆమెవైపు చూసేవాళ్లు ఎవరున్నారు? అందరూ ముందుకే చూస్తున్నారు, ముందున్న దానికోసం చూస్తున్నారు. దానిని... దానిని ఏమంటారు... ఆధునికత!

“అవును, ఫ్యొదార్ కొత్త ఇల్లు కడుతున్నాడు – బొమ్మరిల్లు మాదిరి ముద్దుగా ఉంటుంది. పాత ఇల్లు ఖాళీ అవుతుంది – దానిని మేము ఏం చేసుకుంటాం? దానిని

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Hamsalanu+Vetadoddu**

* * *